
# స్వప్నపూర్

**రాజారామ్ ఆత్రే**



స్వప్నపూర్ భారతదేశంలో రోజు రోజుకూ ఎదుగుతున్న నగరాల్లో ఒకటి. ఈ నగరంలో విద్యావంతులు, సదాశయాలుగల రాజకీయవేత్తలు, పారిశ్రామికులు, ప్రజలు ఒకరి అభిప్రాయాలు మరొకరు తెలుసుకుంటూ కలిసి మెలిసిపోతారు. భావాలు స్వేచ్ఛగా వెల్లడించడమే కాదు తప్పుల్ని ఉన్నవి ఉన్నట్లుగా ఒప్పేసుకోవడం ఈ నగరం ప్రత్యేకత.

ఇక్కడ ఇజాలు లేవు. ప్రముఖులు గన్‌మెన్‌లు లేకుండానే సంచరిస్తారు. రవి జైన్ ప్రముఖ పారిశ్రామిక సంస్థకు అధిపతి. దీర్ఘరోగంతో మంచం పట్టి ఓ ఖరీదైన హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. డెబ్బయ్యో పడిలో ఉన్న జైన్ మెల్లమెల్లగా మృత్యువు దరికి చేరుకుంటున్నాడు. అయినా మానసికంగా చురుకుగానే ఉన్నారు.

గాంధేయవాది. స్వాతంత్ర్య సమర యోధుడు. సంపన్నుడైన కారణంగా కార్మికవర్గం పాట్లు కొంతమేరకు సానుభూతితోనే వ్యవహరిస్తాడు.

యాభయ్యోవడిలో ఉన్న శ్రీమతి నీతిరావు భారతదేశ ప్రధాని. అంకిత భావంతో పని చేస్తుంది. మేథమెటిక్స్‌లో డాక్టరేట్ పట్టా పుచ్చుకున్న నీతిరావు తన తెలివితేటలను ఈ దేశ సౌభాగ్యానికి వినియోగిస్తుంది. దేశానికి ఏది మంచిది, ఏది కాదు అనే విషయంలో ఆమెకు సొంత అభిప్రాయాలున్నాయి. జనాభా పెరుగుదలను అరికట్టాలన్న సందేశంతో ఆమె కావాలని సంతాన భాగ్యాన్ని కాదనుకుంది. చైనా ప్రజలకు గల పట్టుదలను ఆమె అభిమానిస్తుంది. ముక్కుకు సూటిగా మాట్లాడడం ఆమెకు అలవాటు.

ఆదిత్య చాచాని పొడగరి, అందగాడు, హైటెక్ మనిషి. భారతదేశపు బడా పారిశ్రామికవేత్త. ఓ స్కూల్ టీచరు కొడుకైన చాచాని చాలా కష్టపడి పైకొచ్చాడు. ఇప్పుడు భారత పారిశ్రామికవేత్తగా అంతర్జాతీయ గుర్తింపు పొందాడు. ప్రపంచ మార్కెట్లలో ఆయన కార్పోరేట్ గేమ్‌లు ఆడుతుంటాడు.

విక్టర్ ఒక పోష్ హోటల్‌లో వెయిటర్. ముప్పయ్ అయిదు సంవత్సరాల వయసుంటుంది. తెలివితేటలు కలిగినవాడు. పలాయనవాది. ఈ దేశపు సామాన్య ప్రజానీకానికి సంకేతం లాంటివాడు.

మనం స్వప్నపూర్‌లో ఉన్నాంకదా! ఇక్కడ పరిశ్రమలు గల ప్రముఖులు తరచుగా కలుసుకుంటుంటారు. ఒకరి అభిప్రాయాలు మరొకరికి చెప్పుకుంటాంటారు. తప్పులు నిర్మొహమాటంగా ఒప్పేసుకుంటారు. గన్‌మెన్‌ల అవసరం లేదు వారికి.

❄ ❄ ❄

స్వప్నపూర్‌కు ప్రధాని నీతిరావు వచ్చారు. చాచాని ఆమెను మంచి మిత్రుడు. ఇద్దరూ కలిసి అనారోగ్యంతో మృత్యుముఖంలోకి చేరుకుంటున్న జైన్‌ను చూడడానికి హాస్పిటల్‌కు వెళ్ళారు. జైన్ తన మంచంమీద దిండుకు చేరగిలబడి రిలాక్స్‌డ్‌గా కనిపించారు. ఆ ఎ.సి. గది అందంగా అలంకరించి ఉంది.

'నీతి బేటీ రామ్మా రా! ఎలా ఉన్నావ్? ఈ ముసలాణ్ణి చంపడానికి ఇంత దూరం వచ్చినందుకు సంతోషంగా ఉందమ్మా?'' అంటూ మంచంలోనే కదులుతూ సాధారంగా ఆహ్వానించాడు జైన్ ప్రధానిని.

''నేను బాగానే ఉన్నాను మీరు రిలాక్స్ కండి. ఆరోగ్యం కొంచె మెరుగుపడినట్టుందే' అంటూ నీతి జైన్ దగ్గరకు వెళ్ళి లేవడానికి ఆయన చేస్తున్న ప్రయత్నాలను నివారించింది.

'ఆ మెరుగుపడినట్టే ఉంది. త్వరలో మట్టిలో ఆటలాడాల్సినవాణ్ణి కదా' అంటూనే ఆదిత్య చాచానివైపు తిరిగి 'ఎలా ఉన్నావు బేటా' అన్నాడు. ఆదిత్య ముసలాయన పాదాలను స్పృశించి పెద్దలపట్ల భక్తిని చాటుకున్నాడు. ఇద్దరూ మంచం దగ్గర చెరొక సోఫాలో సెటిలయ్యారు.

'ఒక యువ ప్రధాని, ఒక యువ పారిశ్రామికవేత్త. మిమ్మల్నిద్దర్ని చూస్తుంటే నాకెంతో చెప్పాలని అనిపిస్తోంది. నేను చెప్పేది వారిద్దరూ అర్థం చేసుకుంటారనీ అనిపిస్తోంది అన్నారు జైన్.

''చెప్పండి రవీజీ'' అంటూ ప్రధాని నీతిరావు ప్రోత్సాహకరంగా చూశారు.

జైన్ మెల్లగా స్మృతులలోకి వెళ్ళిపోయారు...

''వ్యాపారం విషయానికి వచ్చేసరికి నేను గాంధీజీని కూడా పక్కన పెట్టాను. రెండు చేతులా సంపాదించాను. తప్పునాది కాదేమో. సాంప్రదాయక వ్యాపార వర్గాలలో కార్మికులను దోచుకున్నాను. కోటీశ్వరుణ్ణయ్యాను. చివరి రోజుల్లో అయినా వాస్తవాలు గ్రహించగలిగాను. ఇప్పుడు నా కుమారుల అజమాయిషీలోని కార్మికులు చాలా మంది కన్నా సుఖంగా జీవిస్తున్నారు. ఇప్పుడు నా కార్మికులను చూస్తే సంతోషం వేస్తుంది. కార్మికులకు కోపం తెప్పించడం కన్నా వారిని సంతృప్తిపరచడం ద్వారా నా కుటుంబ సభ్యులు ఇప్పుడు బాగా వ్యాపారం చేయగలుగుతున్నారు. బ్రిటిష్ లైబ్రరీ పుస్తకాల పురుగు చెప్పిన చాలా విషయాలు సరైనవే.''

''మీ రనేది కారల్ మార్క్స్ గురించేనా?'' ఆదిత్య నానాకి అడ్డు తగిలాడు.


''ఆయన ప్రతిపాదించింది హింసాత్మక విప్లవం కాదా?'' అని ప్రధాని నీతిరావు నమ్మలేనట్లుగా మాట్లాడాలనేది ఆమె ఉద్దేశ్యం.


''అదాయన తప్పుకాదు'' అంటూ మళ్ళీ మొదలుపెట్టారు రవీజీ. ''పారిశ్రామిక విప్లవం నాటి దుర్భర పరిస్థితులు మార్క్స్ సిద్ధాంతాలకు కారణమయ్యాయి. పరిస్థితుల ప్రభావం వల్ల తుపాకీ పట్టిందని ఫూలన్‌దేవిని మనం ఈ రోజుల్లో గ్లోరిఫై చేస్తున్నామే. సినిమాలు తీస్తున్నామే. సదుద్దేశాలతో సంచరించిన మార్క్స్ ఆత్మని ప్రపంచం ఇంకా వేటాడాలా ?''

''మా నోట ఈ మాటలు వినడం ఆశ్చర్యం కలిగిస్తోంది '' అంటూ ప్రధాని సోపాలో కదిలారు.

''నా ఇప్పటి ఆలోచనలు నాకే ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. యూరప్, అమెరికాలలో కార్మిక వర్గం సాధించిన అద్భుత ప్రగతి వెనుక అదృశ్య శక్తి మార్క్సేనని మీకు తెలియదా ? పరిణామాల గురించి, వాణిజ్యం గురించి వందేళ్ళ క్రితం ఆయన చెప్పినవన్ని ఇప్పుడు నిజాలవుతున్నాయి. డికెన్స్ ఆలివర్‌ట్విస్ట్‌తో తిరిగితే గాంధీజీ కూడా విప్లవాన్నే ప్రబోధించేవారు. ఇప్పుడు ఆలస్యంగా మనం గ్రామీణ వ్యావసాయక భారతంలో పారిశ్రామిక విప్లవానికి ప్రయత్నిస్తున్నాం. ఇరవయ్యో శతాబ్దపు ఆరంభంలో లేం మనం. అందుకే రక్తపాతాన్ని నివారించాలనుకుంటాను'' అన్నారు జైన్. నీతిరావు లేచి గ్లాసుతో మంచినీళ్ళు అందిస్తూ ఎక్కువగా మాట్లాడించినట్లున్నాం. రిలాక్స్‌కండి'' అన్నారు.

నీళ్ళు తాగుతూ జైన్ అతిథులకు కాఫీ ఆర్డరిచ్చారు నీతిరావు. చాచాని కాఫీ తాగుతుంటే మళ్ళీ మొదలుపెట్టారు జైన్.



త్వరలో శాశ్వత విశ్రాంతి తీసుకోబోతున్నాను కదా అన్నారు జైన్.

నీతిరావు, చాచానిలిద్దరూ జైన్ దగ్గర సెలవు తీసుకుని బైలుదేరారు. బైటకు వచ్చాక నీతిరావు కారు దగ్గరకు నడుస్తుంటే చాచాని ఆమెతో "ఈ రోజు నాతో కలిసి భోజనం చేయొచ్చుకదా" అన్నాడు. అధికార కార్యక్రమాలతో విసిగిపోయిన నీతిరావు సరే అన్నారు.

రేపు కొత్త జీవితం ప్రారంభించవచ్చులే అన్న నమ్మకంతో సూర్యుడు పశ్చిమాన మునకలేస్తుంటే ఇద్దరూ డ్రీమ్‌బీచ్ హోటల్‌లో సాయంత్రానికి శ్రీకారం చుట్టారు. లాన్ రెస్టారెంటులలో ఓ మూల కూర్చున్నారు.

ఏమిటి రేఖా!
ఇంత లేటుగానా రావడం?
రేఖ:సారీ రాము మధ్యలో రఘు కనబడి
బ్రహ్మాండమైన పిక్చర్
వచ్చింది రావూ అంటే
కాదనలేకపోయా... సారీ..
రాము:ఆఁ...




పి.అవంతి
హైదరాబాద్

చాచాని ఆర్డరు చేయడం పూర్తికాగానే నీతిరావు అతనితో "ప్రపంచంలోని ధనికుల జాబితాకు ఎక్కినందుకు కంగ్రాచ్యులేషన్స్ అన్నారు.

థ్యాంక్యూ నీతీజీ. మేం కష్టపడి పనిచేస్తున్నాము. మా గ్రూప్‌లో చాలా మంది కార్మికులున్నారు. ప్రపంచంలోని పెద్ద గ్రూప్‌లలో మాదొకటి. నా కార్మికుల స్థితి మరీ బాగుందని అనను. కానీ సరైన దిశగా ముందడుగు వేస్తున్నాం. ఇంకా సాధించాల్సింది ఎంతో ఉంది. ప్రపంచంతో కలిసి పరుగెత్తాల్సి ఉంది' అని ఉత్సాహంగా చెప్పుకుపోయాడు చాచాని.

'అవును ప్రపంచంతో కలిసి పరుగెత్తాల్సి ఉంది' అంటూ అంగీకరించారు నీతి —భారత యువ ప్రధాని. 'స్వేచ్ఛా వాణిజ్యం, మార్కెట్ ఆర్థిక వ్యవస్థ ప్రపంచమంతటా ఉత్తమ ఫలితాలనిస్తున్నాయి అని ఆమె అంటుండగానే వెయిటర్ వచ్చి సర్వ్ చేయడం మొదలుపెట్టాడు. వారిని ఏమాత్రం డిస్టర్బ్ చేయకుండా ఒక్కొక్క ప్లేటూ టేబులు మీద సర్దుతున్నాడు వెయిటర్ విక్టర్. అతనికి వారిద్దరూ ఎవరో తెలుసు. కానీ తెలియనట్టుగా వెనక్కు వెళ్లిపోయి ఒకమూల కూర్చుని వారి సంభాషణ వింటున్నాడు. మనం స్వప్నపూర్‌లో ఉన్నాం కదా! అక్కడ ఇలాగే జరుగుతుంది.

'మార్పులు హఠాత్తుగా తెస్తే పరిస్థితి అదుపు తప్పే ప్రమాదం ఉంది. అందుకే సమతూకం పాటించాలి. పారిశ్రామికుల కోసం మేం సామాన్య ప్రజలను నిర్లక్ష్యం చేయలేం' అంటూ ప్రధాని మెల్లగా ఈ దేశ వాస్తవ పరిస్థితుల వైపు టాపిక్ మళ్లించారు.

చాచాని కొద్దిగా అసహనంగా కదిలాడు. 'మీ ఉద్దేశం నాకు అర్థమైంది. నేను అన్ని ఓపెన్‌గానే ఆలోచిస్తాను. బండగా నిర్ణయాలు తీసుకోను. ప్రస్తుతానికి మటుకు నా అభివృద్ధే దేశాభివృద్ధి అని భావిస్తున్నాను. నలభై సంవత్సరాల ఫేబియన్ భావాలు, మిశ్రమ ఆర్థిక వ్యవస్థ మన ప్రజాస్వామ్యాన్ని దారిద్ర్యం వైపు నెట్టివేసి గందరగోళం సృష్టించాయి. ప్రజల సొమ్ము తిని బలిసిన వందలాది మంది రాజకీయవేత్తలకు స్విస్ బ్యాంకుల్లో ఖాతాలుండడం సిగ్గుచేటైన విషయం కాదూ'

'అయితే ఇప్పుడు మీరు ప్రజా ధనంతో పైకెదుగుదామనుకుంటున్నారా?'

'మాకు డబ్బు సంపాదించడం కొత్త కాదు, నలభై సంవత్సరాల నియంతృత్వ సోషలిస్టు పాలన చైనాను మార్కెట్ ఆర్థిక వ్యవస్థ దగ్గరకే తెచ్చిపడవేసింది. అది గమనించాలి. విప్లవం అక్కడ నాయకులలో ప్రజాభ్యుదయం పట్ల నిజాయితీని పెంపొందించిందేమో. కానీ వారు ప్రజా ప్రయోజనాల కోసం మార్కెట్ ఆర్థిక వ్యవస్థ ప్రవేశపెట్టేందుకు ఎప్పుడూ సిగ్గుపడలేదు. సంపన్నులు కావడమూ ఉత్కృష్టమైన విషయమేనని వారి మహా నాయకుడు డెంగ్ ఉద్బోధించాడు. ప్రజల స్థితిగతులు నిజంగా మెరుగుపడేందుకు వీలైన పరిస్థితులు అక్కడ కల్పించారు మరి'.

విక్టర్ వారి సంభాషణను జాగ్రత్తగా గమనిస్తూనే ఉన్నాడు.

'డెంగ్ ప్రబోధించింది సోషలిస్టు మార్కెట్ ఆర్థిక వ్యవస్థ. పైగా వారికి మంచి చర్యలు తీసుకునేందుకు నియంతృత్వ వ్యవస్థ తోడ్పడుతుంది' అన్నారు నీతిరావు చాచాని మాటలు అర్థ సత్యాలనే ఉద్దేశంతో.

ఆ బలంతోనే వారు తియనాన్మెన్ స్క్వేర్ తరహా కుహనా ప్రజాస్వామిక ఉద్యమాల నోరు నొక్క గలిగారు. కానీ తర్వాత ప్రైవేటు కంపెనీలు, జాయింట్ వెంచర్లు బ్రహ్మాండమైన అభివృద్ధి సాధించాయి అన్నారు చాచానీ.

'ప్రజల కోర్కెలు తీర్చే అల్లావుద్దీన్ అద్భుతదీపం నాతో ఇలా మాట్లాడిస్తోంది మేడం. సోషలిస్టు చైనా, కేపిటలిస్టు జపాన్ రెండూ అభివృద్ధి సాధించాయి. రేపు మన భారతదేశం కూడా వాటితో పోటీపడబోతోంది. ఏ వ్యవస్థ ఏ దేశంలో చెల్లుబాటు అవుతుంది అనేది ప్రజలకు అది ఎంతవరకు నచ్చింది అనే దానిమీద ఆధారపడి ఉంటుంది అన్నారు చాచానీ గొప్ప మేధావిలా. దూరం నుంచి గమనిస్తున్న విక్టర్ మనసులో 'వాహ్వా' అనుకున్నాడు.


చాచానీలో ఉత్సాహం హెచ్చింది. తన పారిశ్రామిక సామ్రాజ్యం విస్తరణ గురించి, బహుళ జాతి సంస్థలకు తాను ఎలా అడ్డుకట్టలు వేసేదీ, తాను సంపాదించే అదనపు విలువ ఎలా సంక్షేమానికి వినియోగించేదీ ఏకరువు పెడుతున్నాడు. ప్రధాని వింటూ కూర్చున్నాడు.

విక్టర్ చాటుగా వింటున్నవాడల్లా ఒక్కంగలో వారి దగ్గరకు దూసుకువెళ్లాడు 'మీరు ఏమైనా చేయండి యుద్ధ పరిశ్రమను మాత్రం అభివృద్ధి చెందనీయకండి. చాచానీ లాంటి వారికి ఓ అవకాశం ఇవ్వడంలో తప్పులేదు.

మిగతా పర్యవసానాల గురించి ఆలోచించకుండానే ఒక సామాన్యునిగా నేను తీర్పు ఇస్తున్నాను. నాన్చి నాన్చి ప్రజలను కుళ్లనిచ్చే కన్నా వారికి నిజంగా మేలు చేసే చర్యల విషయంలో తొందరగా నిర్ణయాలు తీసుకుని అమలు చేయాలి. నా తీర్పు కూడా తిరుగులేనిదేమీ కాదు.

నాయకులు తమ జీవితాలను మెరుగుపరుస్తారని ప్రజలు ఆశిసున్నారు 'అంటూ ఆవేశంగా విక్టర్ లెక్చరిస్తుంటే నీతిరావు, చాచాని గుడ్లప్పగించి చూస్తుండిపోయారు. మనం స్వప్నపూర్‌లో ఉన్నాం కదా! ఏదైనా జరగొచ్చు. ●

రాంబాబు:టిఫిన్ చేద్దాం
అలా హోటల్‌కి వెళ్దాం రావోయ్
సోంబాబు:నేనిందాకే తిన్నా..
నువ్వెళ్ళి చేసిరా..
రాంబాబు:నా దగ్గిర డబ్బులుంటే అలాగే
చేసేవాణ్ని
నిన్నెందుకు రమ్మంటానూ?!
సోంబాబు:ఆఁ...



పి.గిరిధర్
హైదరాబాద్